| | | | |
|---|---|---|---|
| 01. | పల్లవి : | శ్రీరామ నీనామ మేమిరుచిరా ! | |
| | | ఓరామ నీనామ మెంతరుచిరా !! | !! శ్రీరామ !! |
| 02. | చరణం : | కరిరాజ ప్రహ్లాద ధరణి విభీషణుల ! | |
| | | గాచిన నీనామ మేమిరుచిరా !! | !! శ్రీరామ !! |
| 03. | చరణం : | కదళీ ఖర్జూరాది ఫలములకధికమౌ ! | |
| | | కమ్మన నీనామ మేమిరుచిరా !! | !! శ్రీరామ !! |
| 04. | చరణం : | నవరసములకన్న నవనీతములకంటె ! | |
| | | నధికమౌ నీనామ మేమిరుచిరా !! | !! శ్రీరామ !! |
| 05. | చరణం : | పనస జంబూ ద్రాక్ష ఫలరసములకంటె ! | |
| | | నధికమౌ నీనామ మేమిరుచిరా !! | !! శ్రీరామ !! |
| 06. | చరణం : | అంజన తనయ హృత్కమలంబునందు ! | |
| | | రంజిల్లు నీనామ మేమిరుచిరా !! | !! శ్రీరామ !! |
| 07. | చరణం : | శ్రీసదా శివుడు తానేవేళ భుజియించు ! | |
| | | శుభరూపు నీనామ మేమిరుచిరా !! | !! శ్రీరామ !! |
| 08. | చరణం : | సారములేని సంసార తరణమునకు ! | |
| | | తారకము నీనామ మేమిరుచిరా !! | !! శ్రీరామ !! |
| 09. | చరణం : | శరణన్న జనులను సరగున రక్షించు ! | |
| | | బిరుదుగల్గిన నీనామ మేమిరుచిరా !! | !! శ్రీరామ !! |
| 10. | చరణం : | తుంబుర నారదుల్ డంబుమీరగ ! | |
| | | గానంబుజేసెడి నీనామ మేమిరుచిరా !! | !! శ్రీరామ !! |
| 11. | చరణం : | అరయ భద్రాచల శ్రీరామదాసుని ! | |
| | | ఏలిన నీనామ మేమిరుచిరా !! | !! శ్రీరామ !! |

\- - -